క్లుప్తంగా

మంత్రులను కలిసిన ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య



మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావుతో ప్రభుత్వ విప్, మదర్ డెయిరీ చైర్మన్

యాదగిరిగుట్ట : ఆలేరు నియోజకవర్గంలో యూరియా కొరత లేకుండా చూడాలని కోరుతూ ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య శుక్రవారం వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావును హైదరాబాద్‌లో కలిసి విన్నవించారు. అదేవిధంగా దేవాదాయశాఖ మంత్రి కొండా సురేఖను కలిసి యాదగిరి శ్రీలక్ష్మీ నరసింహస్వామి వారి ఆలయ అభివృద్ధిపై చర్చించారు. భక్తులకు ఇబ్బందులు తలెత్తకుండా ఆలయాభివృద్ధి చేసేందుకు చర్యలు తీసుకోవాలని కోరారు. ఆయన వెంట మదర్ డెయిరీ చైర్మన్ మధుసూదన్ రెడ్డి ఉన్నారు.

మెడికల్ క్యాంపులను విజయవంతం చేయాలి

భువనగిరి: మహిళల కోసం ప్రత్యేకంగా ఈ నెల 17 నుంచి అక్టోబర్ 2వ తేదీ వరకు నిర్వహించే మెడికల్ క్యాంపులను విజయవంతం చేసేందుకు తగిన ఏర్పాట్లు చేయాలని డైరెక్టర్ పబ్లిక్ హెల్త్ అండ్ ఫ్యామిలీ వెల్ఫేర్ డాక్టర్ రవీందర్‌నాయక్ సూచించారు. స్వస్థనారి, స్వశక్తి పరివార్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా శుక్రవారం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయంలో ఏర్పాటు సమావేశంలో పాల్గొని మాట్లాడారు. అన్ని రకాల ఆరోగ్య పరీక్షలు నిర్వహించేలా చర్యలు తీసుకోవాలన్నారు.

ప్రమాణ స్వీకారోత్సవం

భూదాన్‌పోచంపల్లి : పట్టణ కేంద్రంలోని రిటైర్డ్ ఉద్యోగుల సంఘ భవనంలో శుక్రవారం ఆ సంఘం సమావేశాన్ని నిర్వహించారు. ఎన్నికల అధికారి భీష్మారెడ్డి అధ్యక్షతన జరిగిన సమావేశంలో నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా వై. రవీందర్, కార్యదర్శిగా జె. వెంకటేశం, ఫైనాన్స్ కార్యదర్శిగా సత్తిరెడ్డి, అసోసియేటెడ్ అధ్యక్షుడిగా గుండు సుదర్శన్, ఉపాధ్యక్షుడిగా ఎం. కృష్ణారెడ్డి, ప్రభావతి, సంయుక్త కార్యదర్శిగా వీఎల్ నర్సింహారావు, కార్య నిర్వాహక కార్యదర్శిగా అండాలు, ప్రచార కార్యదర్శిగా జె. సుదర్శనం , జిల్లా కార్యవర్గ సభ్యునిగా పాదూరి సురేందర్‌రెడ్డిలను ఎన్నుకున్నారు. అనంతరం నూతన కార్యవర్గంతో ప్రమాణస్వీకారం చేయించారు. కార్యక్రమంలో రాచకొండ సత్తయ్య, మర్రి బుచ్చిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

గుంతలు పూడ్చివేత



గుంతల్లో మట్టి పోయించి చదును చేయిస్తున్న నాయకులు

రాజాపేట : మండలంలోని పొట్టిమర్రి వాగు వద్ద రోడ్డుపై ఏర్పడిన గుంతలతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. కాగా స్థానిక నాయకులు, గ్రామస్తులు శుక్రవారం రోడ్డుపై ఏర్పడిన గుంతల్లో మట్టి పోయించి చదును చేయించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ కిసాన్ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బుగిగె పెంటయ్య గౌడ్, మండల ఉపాధ్యక్షుడు మహేందర్ గౌడ్, ఆలేరు మార్కెట్ కమిటీ డైరెక్టర్ సిలివేరు బాలరాజు గౌడ్, పట్టణ అధ్యక్షుడు ఐరేని నవీన్‌కుమార్, బింగి రమేష్ పాల్గొన్నారు.

విద్యార్థులకు సైకిళ్లు పంపిణీ



విద్యార్థినులకు సైకిళ్లు పంపిణీ చేస్తున్న క్లబ్ సభ్యులు

రాజాపేట : మండలంలోని రఘునాథపురం సంగిశెట్టి నర్సయ్య మెమోరియల్ ఉన్నత పాఠశాలకు చెందిన 10మంది విద్యార్థులకు శుక్రవారం రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో మాజీ రోటరీ క్లబ్ అధ్యక్షుడు సింగబోయిన నరసింహ యాదవ్ సహకారంతో ఉచిత సైకిళ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎంఈఓ చందా రమేష్, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు మనోజ్ కుమార్, రోటరీ క్లబ్ అధ్యక్షుడు ఆగేశ్వరరావు, వెంకటనారాయణ పాల్గొన్నారు.

పర్యావరణంపై అవగాహన

బీబీనగర్: మండలంలోని వెంకిర్యాల, పడమటిసోమారం గ్రామాల్లో గురుకుల ఆర్మీ మహిళా డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ విభాగం ఆధ్వర్యంలో శుక్రవారం పర్యావరణంపై అవగాహన కల్పిస్తూ ర్యాలీలు నిర్వహించారు. వీధులను, రహదారులను శుభ్రం చేసి మొక్కలను నాటారు. కార్యక్రమంలో పావని, స్రవంతి, ముస్తాఫా, మధులేటి పాల్గొన్నారు.

'డబుల్' ఇళ్లను కేటాయించాలి

బీబీనగర్: కొండమడుగు గ్రామ పరిధిలో నిర్మించిన డబుల్‌బెడ్ రూం ఇళ్లను పేదలకు కేటాయించాలని డిమాండ్ చేస్తూ పలువురు సీపీఎం నాయకులు శుక్రవారం డబుల్ బెడ్ రూం ఇళ్ల వద్ద నిరసన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో నాయకులు చంద్రారెడ్డి, శ్రీనివాస్, భిక్షపతి, పాండు, బాలయ్య పాల్గొన్నారు.

కాలువ ఇలా.. నీరు పారేదెలా..

రామన్నపేట : మండలంలోని లక్ష్మాపురం, మునిపంపుల, కొత్తగూడెం గ్రామాల్లోని 822 ఎకరాలకు సాగునీరు అందించే ఏటికాలువ మరమ్మతులకు నోచుకోక ఆనవాళ్లు కోల్పోతుంది. శోభనాద్రిపురం శివారులోని హెడ్ రెగ్యులేటరీ వద్ద ప్రారంభమయ్యే ఏటికాలువ 2.9కిలో మీటర్ల పొడవు ప్రవహిస్తుంది. లక్ష్మాపురంలోని 299 ఎకరాలకు నేరుగా తూముల ద్వారా నల్లచెరువు నిండితే 121 ఎకరాలకు, మునిపంపులలోని ఊరచెరువు ద్వారా 402 ఎకరాలకు సాగునీరు అందుతుంది. కొన్నేళ్లుగా కాలువకు మరమ్మతులు చేయకపోవడంతో తూములు దెబ్బతిన్నాయి. గుర్రపుడెక్క ఆకు , కంపచెట్లతో నిండి మూసుకు పోయింది. ఐబీ అధికారులు స్పందించి కాలువకు మరమ్మతులు చేయించాలని రైతులు కోరుతున్నారు.



గుర్రపుడెక్కతో నిండిన ఏటికాలువ

ఆండాళ్ అమ్మవారికి ఊంజల్ సేవోత్సవం

యాదగిరిగుట్ట: యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో ఆండాళ్ అమ్మవారికి ఊంజల్ సేవోత్సవం శుక్రవారం సాయంత్రం వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అమ్మవారిని బంగారు ఆభరణాలు, పుష్పాలతో ప్రత్యేకంగా అలంకరించి ఆలయ తిరు, మాడ వీధుల్లో ఊరేగించారు. భక్తులు మంగళహారతులతో అమ్మవారికి స్వాగతం పలికారు. అనంతరం అమ్మవారిని అద్దాల మండపంలో అధిష్ఠించి ఊంజల్ సేవోత్సవాన్ని చేపట్టారు. ఆలయంలో నిత్య పూజలు యథావిధిగా కొనసాగాయి.



అద్దాల మండపంలో ఊంజల్ సేవ నిర్వహించి హారతినిస్తున్న అర్చకుడు

సీతారాం ఏచూరి ఆశయసాధనకు కృషి చేయాలి

భువనగిరిటౌన్ : సీతారాం ఏచూరి ఆశయసాధనకు కృషి చేయాలని పలువురు నాయకులు అన్నారు. శుక్రవారం పట్టణ కేంద్రంలో సీపీఎం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో సీతారాం ఏచూరి వర్ధంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్ర పటానికి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సీపీఎం జిల్లా కార్యదర్శి ఎండీ జహంగీర్, సీపీఐ ఎంఎల్ న్యూ డెమొక్రసీ జిల్లా కార్యదర్శి రాచకొండ జనార్దన్, మున్సిపల్ చైర్మన్ బర్రె జహంగీర్, బీఎస్పీ రాష్ట్ర నాయకులు బట్టు రామచంద్రయ్య, నాయకులు కొండమడుగు నర్సింహ, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు దాసరి పాండు, ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు దుబ్బ రామకృష్ణ , ఐలు జిల్లా అధ్యక్షుడు బొల్లెపల్లి కుమార్,యస్ మల్లారెడ్డి, బర్రె సుదర్శన్, ధనాప్ రెడ్డి, బర్రె ప్రకాష్, చిన్నయ్య, శ్రీనివాస్ చారి, మాయ కృష్ణ, దయ్యాల నరసింహ గడ్డం వెంకటేష్, పల్లెర్ల అంజయ్య, ముత్యాలు, లావుడియ రాజు, వనం రాజు, లలిత, నాగమణి పాల్గొన్నారు.

వలిగొండ : మండల కేంద్రంలో సీపీఎం పట్టణ కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం సీపీఎం జాతీయ ప్రధాన కార్యదర్శి, మాజీ ఎంపీ సీతారాం ఏచూరి వర్ధంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్ర పటానికి నివాళులర్పించారు. కార్యక్రమంలో సిర్పంగి స్వామి, గర్దాసు నరసింహ, కందడి సత్తిరెడ్డి, కొండే కిష్టయ్య, దుబ్బ లింగం, దొడ్డి భిక్షపతి, సిర్పంగి శ్రీరాములు, మల్లేశం, వేముల లక్ష్మయ్య, శీలం ఇందిర, కర్నాటి మత్స్యారాణి, భూమి బాలశంకర్, రుద్రపల్లి రామలింగం, బొడ్డు శంకర్, పెద్ద బోయిన భీమరాజు, రేపాక ముత్యాలు, కందుల మత్స్యగిరి, కోరగొని మహేష్, వేముల నాగరాజు, బుగ్గ ఉదయ్, శోభ, జయమ్మ పాల్గొన్నారు.



భువనగిరిటౌన్ : ఏచూరి సీతారాం చిత్రపటానికి నివాళులర్పిస్తున్న నాయకులు

ఆత్మకూరు(ఎం): మండల కేంద్రంలో సీపీఎం పోలిట్ బ్యూరో సభ్యుడు సీతారాం ఏచూరి వర్ధంతిని శుక్రవారం నిర్వహించారు. కార్యక్రమంలో సీపీఎం మండల కార్యదర్శి వేముల భిక్షం, సీనియర్ నాయకులు రచ్చ గోవర్ధన్, నాయకులు చెరుకు మల్లేశం గౌడ్, పొనగాని బాలనర్సింహ, వీరయ్య, సత్తమ్మ, సుజాత, బుగ్గరాములు పాల్గొన్నారు.

భువనగిరిటౌన్ : పట్టణ కేంద్రంలోని సుందరయ్య భవన్‌లో శుక్రవారం ఏచూరి సీతారాం వర్ధంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పలువురు నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో పట్టణ కార్యవర్గ సభ్యులు వనం రాజు, నాగమణి, పట్టణ కమిటీ సభ్యులు బర్ల వెంకటేష్, వల్దాస్ అంజయ్య, కొత్త లక్ష్మయ్య, ఈర్ల రాహుల్, కొత్త లలిత పాల్గొన్నారు.

మోత్కూర్ : పట్టణంలోని స్థానిక అంబేడ్కర్ చౌరస్తాలో సీతారాం ఏచూరి వర్ధంతిని శుక్రవారం నిర్వహించారు. కార్యక్రమంలో పార్టీ జిల్లా కమిటీ సభ్యుడు బొల్లు యాదగిరి, పార్టీ పట్టణ కార్యదర్శి రాములమ్మ, నరసింహ, అంజయ్య, కందుకూరి. నరసింహ, శ్రీను, గుండు లక్ష్మి కల్యాణి ,శోభ, బాలమని, సావిత్రి, హుస్సేన్, బుచయ్య పాల్గొన్నారు.



మోత్కూర్ : ఏచూరి చిత్రపటానికి నివాళులర్పిస్తున్న నాయకులు

రామన్నపేట : మండల కేంద్రంలో సీపీఎం పార్టీ కార్యాలయంలో శుక్రవారం సీపీఎం అగ్రనేత సీతారాం ఏచూరి వర్ధంతిని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు జెల్లెల పెంటయ్య, పార్టీ మండల కార్యదర్శి బొడ్డుపల్లి వెంకటేశం కందుల హన్మంత్, కల్లూరి నాగేష్, ఎండీ రషీద్, ఆవనగంటి నాగేష్, శానగొండ రామచంద్రం, పల్లె సత్యం, జితేందర్, ప్రసాద్, గోగు లింగ స్వామి, నర్సింహ పాల్గొన్నారు.

బొమ్మలరామారం : మండల కేంద్రంలో శుక్రవారం సీపీఎం జాతీయ ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి వర్ధంతిని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల కార్యదర్శి ర్యాకల శ్రీశైలం, ముక్కెర్ల పున్నమ్మ, ప్యారారం వెంకటేష్, ముద్దం మధు సూధన్ రెడ్డి, యాదయ్య, రమేష్, సాయి, రవి తేజ పాల్గొన్నారు.

సృజనాత్మకతను వెలికితీసేందుకే సైన్స్ సెమినార్

భువనగిరి : విద్యార్థుల్లో దాగి ఉన్న సృజనాత్మకతను వెలికితీసేందుకే సైన్స్ సెమినార్లు దోహదపడతాయని డీఎస్‌వో రాజశేఖర్, ప్రధానోపాధ్యాయుడు రవికుమార్ అన్నారు. పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో గల ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో శుక్రవారం జిల్లా స్థాయి నేషనల్ సైన్స్ సెమినార్ నిర్వహించారు. నేషనల్ సైన్స్ సెమినార్ క్వాంటం ఏజ్ బిగిన్స్ ఇట్స్ పోటెన్సియన్స్ అండ్ ఛాలెంజెస్ అనే అంశంపై సెమినార్ నిర్వహించారు. అనంతరం సెమినార్‌లో ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు బహుమతులను అందజేశారు. రామన్నపేటకు చెందిన కృష్ణవేణి టాలెంట్ స్కూల్‌కు చెందిన సదాఫ్ ప్రథమ, టీజీఎంఎస్ గుండాలకు చెందిన ప్రగతికి రెండోవ,వివేకా వర్ధన్ బాగాయత్ ఉన్నత పాఠశాల భువనగిరి, లేఖన ఇన్నోవెటివ్ స్కూల్ చౌటుప్పల్‌కు చెందిన వారికి తృతీయ బహుమతులను అందుకున్నారు. ఈ కార్యక్రమంలో న్యాయ నిర్ణేతలు హరినాథ్ రెడ్డి, రామకృష్ణారెడ్డి, వెంకటేశ్వర్లు, సలీం, ప్రభాకర్, జితేందర్‌రెడ్డి, శారద, విజయ, యాదమ్మ పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.



విద్యార్థినికి బహుమతి అందజేస్తున్న ఉపాధ్యాయులు

బాధితులకు పరామర్శ, నిత్యావసర సరుకుల పంపిణీ



ముంపు బాధితులకు నిత్యావసర సరుకులు అందజేస్తున్న బీఆర్ఎస్ నాయకులు



బాధితులను పరామర్శిస్తున్న బీజేపీ నాయకులు



బ్లీచింగ్ చల్లుతున్న మున్సిపల్ సిబ్బంది

ఆలేరు : ఆలేరు పట్టణంలోని ముంపు ప్రాంతాల్లో శుక్రవారం కాంగ్రెస్, బీజేపీ, బీఆర్ఎస్ నాయకులు వేర్వేరుగా పర్యటించారు. కాగా ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య సూచనల మేరకు కాంగ్రెస్ నాయకులు బాధితులకు ఇంటింటికీ వెళ్లి భోజనం అందించగా.. బీజేపీ నాయకులు బాధితులకు స్నాక్స్ అందించారు. బీఆర్ఎస్ నాయకులు 25కిలోల బియ్యం, నిత్యావసర సరుకులు పంపిణీ చేశారు. మున్సిపల్ సిబ్బంది డ్రెయినేజీల్లో, వీధుల్లో బ్లీచింగ్ చల్లారు. ఆయా కార్యక్రమాల్లో బీజేపీ జిల్లా అధ్యక్షులు ఉట్కూరి అశోక్‌గౌడ్, నాయకులు నందగంగేష్, కామిటికారికృష్ణ, తునికి దశరథ, వడ్డేమాన్ నరేందర్,ఆలేరు పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఇజాజ్, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కలూరి రాంచంద్రారెడ్డి, ఆలేరు పట్టణ అధ్యక్షులు పుట్ట మల్లేష్‌గౌడ్, మాజీ మున్సిపల్ చైర్మన్ వస్పరి శంకరయ్య, మొరిగాడి వెంకటేష్‌గౌడ్, సుధీర్‌రెడ్డి, పంతంకృష్ణ,ఆడెపు బాలస్వామి,జింకల రామకృష్ణ, బేతి రాములు పలువురు నాయకులు తదితరులు ఉన్నారు.

మోత్కూరును నియోజకవర్గంగా ఏర్పాటు చేయాలి

మోత్కూరు: మోత్కూరును నియోజకవర్గ కేంద్రంగా ఏర్పాటు చేయాలని బీసీ రిజర్వేషన్ సాధన సమితి రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు బుర్ర శ్రీనివాస్ గౌడ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మోత్కూరు మండలాన్ని అసెంబ్లీ నియోజకవర్గ కేంద్రంగా ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తూ బీసీ రిజర్వేషన్ సాధన సమితి మండల కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం శ్రీకాంతాచారి చౌరస్తా వద్ద ప్లకార్డులు పట్టుకుని నిరసన ప్రదర్శన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బీసీ రిజర్వేషన్ సాధన సమితి నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి నోముల రమేష్ నేత, మండల నాయకులు కొయ్యలకారి జాహంగీర్, మర్రి కమల్ నాథ్, చాపల అంజయ్య, మరి ఆనందం, బోయిని ఉప్పలయ్య, కనుక రాజు,ఎర్రవెల్లి స్వామి, పి మల్లయ్య వెంకట్ రెడ్డి ,శ్రీకాంత్ పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.



ప్లకార్డులు పట్టుకుని నిరసన తెలుపుతున్న నాయకులు

డిగ్రీలో స్పాట్ అడ్మిషన్లు

రామన్నపేట : రామన్నపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఈ నెల 15,16 తేదీల్లో స్పాట్ అడ్మిషన్లు తీసుకోవచ్చని ప్రిన్సిపాల్ డాక్టర్ రాహత్‌ఖానం శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఫస్ట్ ఇయర్‌లో చేరే వారికోసం చివరి అవకాశం అన్నారు. టెన్త్ ఇంటర్ ఒరిజినల్ మెమోలు, కుల, ఆధాయ ధ్రువీకరణ పత్రాలు, రెండు పాస్‌పోటోలు, ఆధార్ కార్డు, మూడవ తరగతి నుంచి ఇంటర్ వరకు స్టడీ సర్టిఫికెట్లు తీసుకుని రావాలన్నారు.

సేవా పక్షం కార్యక్రమాన్ని జయప్రదం చేయాలి



మాట్లాడుతున్న మాధురి

భువనగిరి : ప్రధాని నరేంద్ర మోదీ జన్మదినాన్ని పురస్కరించుకుని ఈ నెల 17 నుంచి అక్టోబర్ 2వ తేదీ వరకు నిర్వహించనున్న సేవా పక్షం కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని జిల్లా సేవా పక్షం కో కన్వీనర్ మాధురి అన్నారు. శుక్రవారం బీజేపీ జిల్లా కార్యాలయంలో జరిగిన ముఖ్య నాయకుల సమావేశంలో పాల్గొని మాట్లాడారు. సేవా పక్షం కార్యక్రమంలో స్వచ్ఛ భారత్, రక్తదాన శిబిరాలు నిర్వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో సేవా పక్షం పట్టణ కన్వీనర్ సతీష్, పార్టీ పట్టణ కమిటీ అధ్యక్షులు రత్నపురం బలరాం, నాయకులు సత్యవతి, మల్లీకార్జున్, కపిల్, లక్ష్మీనారాయణగౌడ్, ఉమాశంకర్‌రావు, నర్సింహా రావు, ఉడుత భాస్కర్, రమేష్, కిరణ్, రాజ్ కుమార్, సంతోష్, శివలింగం పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఆధ్యాత్మికతను పెంపొందించుకోవాలి



నగర సంకీర్తన చేస్తున్న పుండరీక భక్త సేవా సమాజం సభ్యులు

భూదాన్‌పోచంపల్లి : ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మికతను భావనలు పెంపొందించుకొవాలని శ్రీ లక్ష్మీనర్సింహస్వామి దేవస్థానం చైర్మన్ నరసింహమూర్తి, డీఈఓ భాస్కర శర్మ అన్నారు. శుక్రవారం పట్టణ కేంద్రంలో శ్రీ పుండరీక భక్త సేవా సమాజం ఆధ్వర్యంలో స్థానిక బాలాజీ ఫంక్షన్ హాలులో ఆత్మీయ సమ్మేళనాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మన సంస్కృతి, సంప్రదాయాలను పిల్లలకు అందించాలని కోరారు. అంతకు ముందు స్థానిక ఆంజనేయస్వామి దేవాలయం నుంచి శ్రీ పాండురంగస్వామి చిత్రపటంతో భజన, కీర్తనలు ఆలపిస్తూ పురవీధుల గుండా ఊరేగింపు నిర్వహించారు. కార్యక్రమంలో తహసిల్దార్ శ్రీనివాస్‌రెడ్డి, భక్త సేవా సమాజం అధ్యక్షుడు చిట్టిమల్ల లక్ష్మీనారాయణ, పద్మ బ్రాహ్మణ పురోహిత సంఘం రాష్ట్ర అధ్యక్షుడు రుద్ర పాండురంగ శాస్త్రి, కటకం తుకారాం, సభ్యులు డాక్టర్ పాండాల మహేశ్వర్, బిట్ల చంద్రశేఖర్, సత్యనారాయణ, లక్ష్మి, ఎల్లమ్మ, జ్యోతి, భాగ్యలక్ష్మి, గీత, స్వాతి, రవీందర్, జానకి రాములు, నర్సింహ, భాస్కర్ పాల్గొన్నారు.

రిటైర్డ్ ఉద్యోగుల సంఘం కమిటీ ఎన్నిక



మోహన్‌రెడ్డి

చౌటుప్పల్ : రిటైర్డ్ ఉద్యోగుల సంఘం మండల సర్వ సభ్య సమావేశం శుక్రవారం సంఘం భవనంలో జ రిగింది. సంఘం జిల్లా అధ్యక్షుడు కోమటిరెడ్డి మోహన్‌రెడ్డి అధ్యర్యంలో నూతన కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా పట్టణ కేంద్రానికి చెందిన భీమిడి మోహన్‌రెడ్డి, ప్రధానకార్యదర్శిగా కానుగుల వెంకటయ్య, కార్యదర్శిగా బడుగు శ్రీరాములు, సహ అధ్యక్షుడిగా ఎండీ.రజాక్, ఉపాధ్యక్షుడిగా ఎస్.కృష్ణయ్య, ఎస్.నాగమణి, సహాయ కార్యదర్శిగా సీహెచ్.వీరయ్య, ఆర్గనైజింగ్ కార్యదర్శిగా వి.బిక్కు, ప్ర చారకార్యదర్శిగా వి.కిషోర్, జిల్లా కౌన్సిల్ కె.గీతాంజలి, తదితరులు ఎన్నికయ్యారు. కార్యక్రమంలో భీష్మారెడ్డి, మల్లయ్య, గోపాల్, సత్తయ్య, రాజయ్య, పాండురంగ, ఆగయ్య, బుచ్చయ్య పాల్గొన్నారు.

బిల్డింగ్ వర్కర్స్ కార్యవర్గం..

మోత్కూర్ : మండలంలోని బిల్డింగ్ అండ్ అదర్ కన్‌స్ట్రక్షన్ వర్కర్స్ యూనియన్ సమావేశాన్ని శుక్రవారం నిర్వరహించారు. ఈ సందర్భంగా నూతన కమిటీని ఎన్నుకున్నారు. మండల అధ్యక్షుడిగా కొంపల్లి గంగయ్య, ఉపాధ్యక్షులుగా శ్రీను, కురుమేటి సైదులు, కురుమేటి అంజయ్య, రాంపక నరసింహ, ప్రధాన కార్యదర్శిగా కూరేళ్ల నరసింహ, సహాయ కార్యదర్శిగా బుంగ సత్తయ్య, సహాయ కార్యదర్శిగా జాగిల్లపురం ఉప్పలయ్య, సహాయ కార్యదర్శిగా అంకెర్ల రమేష్, కోశాధికారిగా రామస్వామి, నరసింహ, సభ్యులుగా ఎల్లంకి స్వామి, తాటిపాముల సురేష్, సూరారం ఇస్తారి, సూరారం పరుశురాములు, నల్ల రామనర్సయ్య, నల్ల శంకర్ ఉప్పల యాదగిరి, సారగండ్ల రాములు, ముక్కెర్ల బిక్షం, బుషిపాక యాదగిరి, బుష్పాక నరసింహ, బుగ్గ రాములు, తీగల చంద్రయ్య ఎన్నికయ్యారు.

'స్వచ్ఛ ఏవం హరిత్' పై శిక్షణ

గుండాల : మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం కేంద్ర ప్రభుత్వం చేపట్టిన స్వచ్ఛ ఏవం హరిత్ కార్యక్రమంపై శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంఈఓ మన్నె అగ్గి రాములు మాట్లాడుతూ పాఠశాలల్లో టాయిలెట్స్, తాగునీటి సౌకర్యం, చేతుల పరిశుభ్రత అలవాట్లు, జీవన నైపుణ్యం శిక్షణ, విద్యార్థుల స్వీయ అభివృద్ధి వంటి అంశాలను స్వచ్ఛ హరిత విద్యాలయం యాప్‌లో నమోదు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో రిసోర్స్ పర్సన్ సకినాల సుమన్, ప్రధానోపాధ్యాయులు గంధం చంద్రకళ, జంపాల రాజు, సీఆర్పీ లింగయ్య, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

తుర్కపల్లి: పాఠశాలల్లో పచ్చదనం పెంచాలని ఎంఈఓ మాలతీ అన్నారు. మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం స్వచ్ఛ ఏవం హరిత్ కార్యక్రమంపై నిర్వహించిన సమావేశంలో ఆమె మాట్లాడారు. పాఠశాలల్లో పరిశుభ్రత, పచ్చదనం పెంచేందుకు కృషి చేయాలన్నారు. బలోపేతం చేయాలని సూచించారు. స్వచ్ఛ ఏవం హరిత్ కార్యక్రమ రేటింగ్ విధానం, ప్రమాణాలపై చర్చించారు. ఈ కార్యక్రమంలో స్కూల్ కాంప్లెక్స్ ప్రదానోపాధ్యాయులు సీహెచ్.స్వరూపారాణి, ఆర్ శ్రీనివాస్, బాలమణి, మంజూషారాణి, సత్యం,సుజాత, రవీందర్‌నాయక్ పాల్గొన్నారు.

45 మంది విద్యార్థులు.. ఇద్దరే ఉపాధ్యాయులు



విద్యార్థులకు బోధిస్తున్న ఉపాధ్యాయురాలు

ఆత్మకూరు(ఎం): మండలంలోని కూరెల్ల ప్రాథమిక పాఠశాలలో ఐదు తరగతుల్లో 45మంది విద్యార్థులుండగా ఉపాధ్యాయులు మాత్రం ఇద్దరే ఉన్నారు. ఇద్దరు ఉపాధ్యాయుల్లో ఎవరో ఒకరు సెలవు పెడితే ఒక్కరే ఐదు తరగతులకు చెందిన 45మంది విద్యార్థులకు బోధన చేయాల్సి వస్తోంది. గురువారం, శుక్రవారం ఒకరు సెలవు పెట్టగా ఒక్క ఉపాధ్యాయురాలు మాత్రమే హాజరయ్యారు. విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా అదనంగా మరో ఉపాధ్యాయులను నియమించాలని గ్రామస్తులు కోరుతున్నారు.

యూరియా కోసం అరిగోస

వలిగొండ, రామన్నపేట : యూరియా కోసం రైతులు బారులు తీరక తప్పడం లేదు. పొలం పనులు మానేసి సొసైటీలు, గోదాముల చుట్టూ తిరుగుతున్నారు. శుక్రవారం ఉదయం వలిగొండ పీఏసీఎస్‌కు 440 బస్తాల యూరియా వచ్చింది. సమాచారం తెలుసుకున్న పలు గ్రామాల రైతులు పెద్ద ఎత్తున అక్కడికి తరలివచ్చారు. ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు నిరీక్షించగా ఒక్కో రైతుకు రెండు బస్తాల చొప్పున పంపిణీ చేశారు. కొంతమందికి యూరియా దొరక్క నిరాశతో వెనుదిరిగి వెళ్లిపోయారు. అదే విధంగా రామన్నపేట పీఏసీఎస్ వద్ద ఉదయం 6 గంటల నుంచే రైతులు బారులుదీరారు. 10 టన్నుల యూరియా రాగా ఒక్కొక్కరికి రెండు బస్తాల చొప్పున పంపిణీ చేశారు.



వలిగొండ పీఏసీఎస్ వద్ద బారులుదీరిన రైతులు

పాఠశాల తనిఖీ

ఆలేరురూరల్ : విద్యార్థులకు మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం అందించాలని అదనపు కలెక్టర్ భాస్కర్‌రావు అన్నారు. మండలంలోని కొలనుపాక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను శుక్రవారం ఆయన తనిఖీ చేశారు. విద్యార్థులకు సమయానికి భోజనం అందించాలన్నారు. ఉపాధ్యాయులకు ఫిజికల్ సైన్స్ ట్రైనింగ్ జరుగుతున్న తీరును పరిశీలించారు. అనంతరం గ్రామంలో జరుగుతున్న ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులను పరిశీలించారు. పూర్తి చేసిన ఇందిరమ్మ ఇళ్లకు వారి ఖాతాలో డబ్బులు జమచేయడం జరుగుతుందని లబ్ధిదారులకు తెలిపారు. కార్యక్రమంలో ఎంపీడీఓ సత్యాంజనేయప్రసాద్, కార్యదిర్శి భాస్కర్, ప్రధానోపాధ్యాయులు వేణుగోపాల్ తదితరులు పాల్గొన్నారు.

గీత కార్మికులు ఐక్యంగా పోరాడాలి

తుర్కపల్లి : హక్కుల సాధనకు గీత కార్మికులు ఐక్యంగా పోరాడాలని కల్లు గీత కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు బొలగాని జయరాయులు అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని రంగా ఫంక్షన్ హాల్‌లో కల్లుగీత కార్మిక సంఘం మండల మహా సభను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గీత కార్మికుల పింఛన్‌ను రూ.4వేలకు పెంచాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం జిల్లా అధ్య క్షుడు రాగీర్ కృష్ణయ్య, మండల అధ్యక్షుడు మారగోని శ్రీరామమూర్తి, గౌరవాధ్యక్షుడు కొక్కొండ లింగయ్య, ప్రధాన కార్యదర్శి ఎరుకల వెంకటేష్, బేరర్ల కూరేళ్ల రాజాలు, శోభ, విజయ్, రాజనర్సయ్య, నిఖిల్, నాగరాజు, సంతోష్, నరేందర్, పాండు, సోషల్ మీడియా కన్వీనర్ కొండం బాలరాజు, లక్ష్మణ్ పాల్గొన్నారు.

ఉపాధ్యాయులను నియమించాలని వినతి

వలిగొండ : ఎయిడెడ్ పాఠశాలలో ప్రత్యేక ఉపాధ్యాయులను నియమించాలని వికలాంగుల కమిటీ జిల్లా ప్రధాన కార్యదర్శి వనం ఉపేందర్ అన్నారు. శుక్రవారం వికలాంగుల మండల కమిటీ ఆధ్వర్యంలో ఎంఆర్సీ భవనంలో ఎంఈఓకు వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో ఎర్ర బజార్, బర్ల పార్వతి, ఎదురుగట్ల రవి,ఎదురుగట్ల అంజమ్మ, మహిపాల్ తదితరులు పాల్గొన్నారు.

యువకుల శ్రమదానం

సంస్థాన్ నారాయణపురం : ఎవరో వస్తారు.. ఏదో చేస్తారని ఎదురు చూడకుండా ఆ యువకులు శ్రమదానం చేసి వాగులో పెరిగిన చెట్లను తొలగించారు. మండలంలోని జానకమ్మ చెరువులోకి నీళ్లు వచ్చే వాగు పిచ్చి మొక్కలు, కంపచెట్లతో నిండిపోయింది. దీంతో చెరువులోకి నీరు రావడం లేదు. గమనించి పలువురు యువకులు శుక్రవారం వాగులో పెరిగిన పిచ్చి మొక్కలు , చెత్త చెదారాన్ని శ్రమదానం చేసి తొలగించారు. కాగా శ్రమదానం చేసిన యువకులను పలువురు గ్రామస్తులు, నాయకులు అభినందించారు.

వివరాలు నమోదు చేసుకోవాలి

రాజాపేట : రైతులు పంటల వివరాలను నమోదు చేసుకోవాలని ఏడీఓ శాంతి నిర్మల అన్నారు. డిజిటల్ పంటల నమోదు కార్యక్రమంలో భాగంగా శుక్రవారం మండలంలోని పారుపల్లి గ్రామంలో సాగు చేసిన పంటలను పరిశీలించి వివరాలు నమోదు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారి పద్మజ, ఏఈఓలు, రైతులు బాల మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు విస్తరణకు మార్కింగ్

మోత్కూర్: మోత్కూర్ మున్సిపల్ కేంద్రంలోని అంగడీ బజార్ పాత బస్టాండ్ చౌరస్తా నుంచి యూపీఎస్ స్కూల్ వరకు రోడ్డు విస్తరణ చేపట్టేందుకు శుక్రవారం మున్సిపల్ కమిషనర్ సతీష్ కుమార్ పర్యవేక్షణలో మార్కింగ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న అమృత్ స్కీంలో భాగంగా మంచి నీటి పైప్ లైన్ తో పాటు సీసీ రోడ్డు, డ్రెయినేజీ నిర్మించనున్నట్లు తెలిపారు.

పోస్టర్ ఆవిష్కరణ

సంస్థాన్ నారాయణపురం: ఈ నెల 19,20, 21తేదీల్లో హైదరాబాద్‌లో నిర్వహించే ఫోటో ట్రేడ్ ఎక్స్‌పో కార్యక్రమానికి సంబంధించిన వాల్ పోస్టర్‌ను అయిదు తరగతుల్లో ఫోటో గ్రాఫర్స్ అసోసియేషన్ నాయకులు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమలో పాలకూర్ల యాదయ్య(సూర్య), ఓరుగంటి లింగస్వామి, గంగపురం సాయి, చిలువేరు శేఖర్, కొండ శ్రీకాంత్, రాజు, శివ, ప్రదీప్ పాల్గొన్నారు.